# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నాపత్రం - 2013 - 14
# సామాన్యశాస్త్రం

సమయం : $2^{1/2}$ గII

విద్యార్థి పేరు : ...................... తరగతి : 7వ తరగతి

క్రమ సంఖ్య : ....................... మార్కులు : 100

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

## I. విషయావగాహన (20 మార్కులు)

1. కింది ఏవేని రెండు ప్రశ్నలకు విపులంగా సమాధానాలు రాయండి.

అ) పట్టు వస్త్రం తయారీలో ఉన్న వివిధ దశలను ఫ్లోచార్టు రూపంలో రాయండి. వాటిని గురించి వివరించండి.

ఆ) ధర్మామీటర్ ఉపయోగం ఏమిటి? ధర్మామీటర్లలో పాదరసం ఎందుకు వాడుతారు? పాదరసం బదులుగా నీరు వాడగలరా? సమస్యలు ఏం ఉత్పన్నమౌతాయి? వివరించండి.

ఇ) మీరు పార్టీకి వెళ్ళినపుడు అందులో రకరకాల ఆహార పదార్థాలు ఉంటాయి. కదా! అందులో అన్నం, రొట్టె, పూరీ, ఇడ్లీ, దోసె, సమోస, పప్పు, గ్రీన్‌సలాడ్, వెజిటబుల్ కర్రీ, పండ్లు, చాట్, చికెన్‌కర్రీ గ్రుడ్లు, మటన్‌కర్రీ, గులాబ్‌జామూన్, మొలకెత్తిన శనగలు, పెసలు వంటి ధ్యానాలు ఉన్నాయి అనుకోండి.

1) మీరు సంతులిత ఆహారం తినదలిచినపుడు ఏ ఏ ఆహార పదార్థాలను మీ ప్లేట్‌లో వేసుకుంటారు?
2) నువ్వు ఏ రకమైన ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటావు?
3) ఏవి తగినంతగా తీసుకుంటావు. వివరంగా రాయండి.

2. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2x10=10 మార్కులు

అ) ఆమ్లాలను లోహపు పాత్రలో నిలువ చేయకూడదని లత తన స్నేహితులలో చెప్పింది. లత అలా చెప్పడానికి కారణాలు ఏమై ఉంటాయో వివరించండి.

ఆ) ఒక వస్తువు ఒకే సమయంలో స్థానాంతర చలనంలో, భ్రమణ చలనంలో ఉండగలదా! ఉదాహరణలు ఇవ్వండి.

లేదా

శ్రేణి, సమాంతర సంధానాల మధ్య భేదాలు రాయండి.

3. సరియైన సమాధానాన్ని రాయండి. 5x½=2½ మార్కులు

అ) కింది వాటిలో ఆమ్ల స్వభావం కలిగినది ఏది? ( )

ఎ) నిమ్మరసం బి) వంటసోడా సి) సున్నపునీరు డి) సబ్బునీరు

ఆ) ఎస్.ఐ పద్ధతిలో వేగానికి ప్రమాణం ( )

ఎ) కి.మీ / నిమిషం బి) మీటరు / నిమిషం

సి) కి.మీ/ గం డి) మిటరు / సెకను

ఇ) విద్యుత్ వలయాన్ని మూసివేయడానికి ఉపయోగపడేది ( )

ఎ) బల్బ్ బి) బ్యాటరీ సి) స్విచ్ డి) ఫ్యూజ్

ఈ) మానవుని శరీర ఉష్ణోగ్రత ( )

ఎ) $40^0c$ బి) $37^0c$ సి) $42^0c$ డి) $35^0c$

ఉ) పీచు పదార్థం ఎక్కువగా ఉన్న ఆహారం ( )

ఎ) అన్నం బి) బ్రెడ్డు సి) తృణధాన్యాలు డి) పాలు

4. ఖాళీలలో సరయిన సమాధానం రాయండి 5x½=2½ మార్కులు

అ) మనం తీసుకునే ఆహారంలో ఎక్కువ పరిమాణంలో ఉండవలసినవి ......................

ఆ) వెనిగర్ సీసా మీద దాని పేరు రసాయనికంగా ...................... అని రాసి ఉంటుంది.

ఇ)............................. దుస్తులు చలి నుంచి రక్షణ ఇస్తాయి.

ఈ)డాక్టర్లు ............................................ మానవుని శరీర ఉష్ణోగ్రతను కనుగొనడానికి ఉపయోగిస్తారు.

ఉ) బట్టలు కుట్టే మిషన్‌లో చక్రానికి గల చలనం ......................................................

5) విద్యుత్ పరికరాలకు సంకేతాలు గీయండి. 5x½=2½ మార్కులు

ఘటం, ఫ్యూజ్, విద్యుత్ బల్బ్, ఆపి ఉన్న స్విచ్, వెలుగుతున్న బల్బ్

6) కింది వానిలో ఐదు డోలన చలనాలను గుర్తించి (✓) పెట్టండి. 5x½=2½ మార్కులు

1. తిరుగుతున్న బొంగరం ( )
2. ఊగుతున్న ఊయల ( )
3. కుమ్మరి సారె ( )
4. గడియారంలో లోలకం ( )
5. తుపాకి నుంచి పేల్చిన గుండు ( )
6. మీటిన వీణ తీగ ( )
7. టైప్‌రైటర్‌లో ఉండే కీ ( )
8. పడి లేస్తున్న బంతి ( )
9. మోగుతున్న గంట ( )
10. తిరుగుతున్న ఫ్యాన్ ( )

## II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం (10 మార్కులు)

అ) పట్టు పరిశ్రమను సందర్శించినపుడు వివరాలు సేకరించడానికి ఏవైనా ఐదు ప్రశ్నలు తయారుచేయండి.

ఆ) మీ పరిసరాలను గమనించి రేపు వాతావరణం ఎలా ఉండవచ్చో ఊహించి రాయండి.

## III. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు (10 మార్కులు)

అ) బంగాళాదుంపలో ఏ రకమైన పోషక పదార్థాలు ఉంటాయి. వాటిని నిర్ధారించడానికి ఏ రకమైన పరీక్ష చేయాలి? దానికి కావలసిన పదార్థాలు ఏమిటి? ఎలా చేయాలో రాయండి.

లేదా

ఆ) రమ సొంతంగా ఒక ఘటం తయారు చేయాలనుకుంది. ఆమెకు ఏ ఏ వస్తువులు కావాలి! దానిని తయారు చేయడానికి ఆమెకు మీరిచ్చే సూచనలకు వరుసగా రాయండి.

## IV. సమాచార సేకరణ నైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు (15 మార్కులు)

అ) కింది సమాచార పట్టికను పరిశీలించండి. ప్రశ్నల ఆధారంగా విశ్లేషించండి.

| **వాతావరణం** | **నవంబర్ 15వ తేదీ** | **డిసెంబర్ 15వ తేదీ** | **జనవరి 15వ తేదీ** |
|---|---|---|---|
| గరిష్ఠ ఉష్ణోగ్రత | $23^0$C | $27^0$C | $25^0$C |
| కనిష్ఠ ఉష్ణోగ్రత | $17^0$C | $19^0$C | $16^0$C |
| ఆకాశం | మేఘావృతం | మబ్బులు లేవు | రోజంతా మబ్బులున్నాయి |
| వర్షపాతం | 3 మి.మి | - | తుంపర |

- ఈ పట్టిక ఏ కాలానికి సంబంధించినదని నీవు నిర్ధారిస్తావు?
- పట్టికను బట్టి ఫిబ్రవరి 15వ తేదీ వాతావరణం ఎలా ఉండవచ్చో ఊహించండి.
- పై పట్టిక వాతావరణంలో ఒకే రోజు పరిశీలించడానికి కారణం ఏమిటి?
- కనిష్ట ఉష్ణోగ్రత తక్కువగా ఉన్న రోజు వర్షం కురుస్తుందా?

ఆ) మీ తరగతిలో పిల్లలంతా "సంతులిత ఆహారం" తీసుకుంటున్నారో లేదో తెలుసుకోవడానికి ఏ ఏ అంశాలకు చెందిన సమాచారాన్ని సేకరిస్తారో రాయండి.

## V. బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయడం. (10 మార్కులు)

అ) పట్టు పురుగు జీవిత చరిత్ర పటం గీయండి. భాగాలు గుర్తించండి.

ఆ) ఒక ప్రదేశం యొక్క గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలను తెలుసుకోవడానికి మనం ఏ పరికరాన్ని ఉపయోగిస్తాం. దాని పటం గీయండి. దానిలో ఉండే సూచికలు కదలడానికి కారణమేమిటో రాయండి.

## VI. అభినందించడం, సౌందర్యాత్మక స్పృహ, విలువలు నిజజీవిత వినియోగం, జీవవైవిధ్యం (15 మార్కులు)

అ) రమేశ్ వాళ్ళ ఇంట్లో ఇత్తడి, రాగి పాత్రలు శుభ్రంగా మిలమిలా మెరిసేలా చేయాలనుకున్నాడు. అతడికి మీరిచ్చే సలహాలేమిటి?

ఆ) "ఉష్ణం ఒక శక్తి స్వరూపం" అని ప్రతిమ చెప్పింది. ఆమెను సమర్థించడానికి నీవు ఏ ఏ ఉదాహరణలు ఇవ్వగలుగుతావు.

ఇ) కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానం రాయండి.

1) పట్టు పురుగు నుండి అందమైన పట్టుదారం రావడాన్ని ఎలా ప్రశంసిస్తావు?
2) శైలజ జ్వరమానినితో నీటి ఉష్ణోగ్రతను కొలవకూడదని చెప్పింది. ఎందుకు.
3) మీ ఇంట్లో వండే ఆహారంలో పీచు పదార్థాలు తగినంతగా ఉండడానికి నీవు మీ అమ్మకు ఏమి సూచన చేస్తావు.
4) జాన్ ఒక దారానికి చివర రాయి కట్టి దానిని గిర గిరా తిప్పాడు. దానిలో ఏ ఏ చలనాలు ఉంటాయి.
5) విశాఖపట్టణంలో ఎండాకాలంలో గడపడం కష్టం అని రాధ వాళ్ళ అమ్మ అంది. ఎందుకు అలా అని ఉండవచ్చు.

***